



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 12 ఆగష్టు 2025

పేజీలు 8







## టిడిపితోనే అభివృద్ధికి ... అభివృద్ధికే మీ ఓటు...

చమర్తి జగన్‌మోహన్ రాజు

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు

12-08-2025

నేడే పోలింగ్...

సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి,

వేయించి అఖండ మెజార్టీతో

గెలిపించ ప్రార్థన





ముద్దు కృష్ణారెడ్డి

తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి

ఒంటిమిట్ట మండల జడ్పీటిసి ఉప ఎన్నికల బ్యాలెట్ నమూనా

| వరుస. నెం | అభ్యర్థి పేరు | అభ్యర్థికి కేటాయించిన గుర్తు |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | ముద్దు కృష్ణారెడ్డి అద్దలూరి | |
| 4 | | |
| 5 | | |
| 6 | | |


# కోవర్టులపై నిఘా

## -తోక జాడిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట ఎన్నికలలో టిడిపి లో కోవర్టుగా పనిచేసే వారిపై అధిష్టానం గట్టి నిఘా ఉంచింది. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని, జడ్పీటిసి ఉప ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తపై గట్టి నిఘా ఉంచారు. నిజాయితీగా పనిచేసే నాయకులు కార్యకర్తలకు ఉప ఎన్నికల తర్వాత పదవులలో ప్రాధాన్యత కల్పించేందుకు, అలాగే పార్టీలో కోవట్లను ఎరివేసేందుకు, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఒంటిమిట్ట ఉప ఎన్నికను ఉపయోగించుకుని గట్టి నిఘ పనిచేస్తుందనీ సమాచారం. ఒంటిమిట్ట మండలం లోని నాయకులకు వారికి సంబంధించిన బూతులలో జరిగే ఓట్లు, మెజారిటీ, గతంలో వచ్చిన మెజారిటీ, ప్రస్తుతం మారిన తీరు, పార్టీ కోసం పని చేస్తున్న తీరు ఇలా ఒకటేమిటి చాలామంది నాయకులపై అధిష్టానం నిఘా ఉంచినట్లు సమాచారం. అలాగే పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమవుతుంది. అయితే గతంలో జరిగిన తప్పిదాలు జరగకూడదనే ఉద్దేశంతో టీడీపీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలలో ఎవరు తప్పు చేసినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మాత్రం స్పష్టంగా సంకేతాలు అందుతున్నాయి. మరి అధిష్టానానికి అంత ప్రాముఖ్యత గల ఈ ఉప ఎన్నికల్లో నాయకులు బలంగా పని చేసి ఎంతమంది అధిష్టానం మెప్పు పొందుతారో వేచి చూడాలి.

# ఎన్ని కుట్రలు పన్నినా విజయం టిడిపిదే

- మీ ఓటే మీ అభివృద్ధికి నాంది,,,
- సైకిల్ గుర్తుపై ఓటు వేస్తే సంక్షేమం మీ ముంగిట,,,
- ఒంటిమిట్ట ప్రజలకు సువర్ణ అవకాశం,,,
- వందల కోట్లు కేటాయించిన చంద్రబాబు ఒకవైపు,,
- దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయని పార్టీ మరోవైపు
- మంచివారిని ఎందుకని ఆంధ్ర అయోధ్యని నిర్మించుకుందాం,,
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

2లో





## నిండు కుండల పింఛా జలాశయం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం ముడంపాడు గ్రామపంచాయతీ పింఛా గ్రామంలో వెలిసిన ఆదినారాయణ పింఛ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఈ సందర్భంగా మండల ఇరిగేషన్ ఎఈ నాగేంద్ర నాయక్ తెలుపుతూ ఉపరితల ఆవర్తనం ద్వారా ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పింఛా ప్రాజెక్టుకు వరద నీరు చేరుకుని 69.18% ప్రాజెక్టులో నీరు నిలువ ఉందని ఇన్ ఫ్లో 136 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 12 క్యూసికల్ గా ఉందని 994.70 అడుగుల వరకు వరద నీరు చేరుకుందని తెలిపారు.

## బైక్ స్కూటీ ఢీ : ఇద్దరికి గాయాలు



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారి పల్లి మండలం మంగంపేట బాలాజీ ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద సోమవారం ఉదయం పల్సర్ బైక్, స్కూటీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు హుటాహుటిన వెంటనే ఇద్దరినీ అంబులెన్స్‌లో రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్ని కుట్రలు పన్నినా విజయం టిడిపిదే



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో ఒంటిమిట్ట ప్రజలు వేసే ఓటే వారి అభివృద్ధికి నాంది పలుకుతుందని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమం మీ ముంగిట చేరుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆయన నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నామినేషన్ కూడా వెయ్యనీయకుండా దౌర్జన్య పాలన కొనసాగించారని, గత ఎన్నికల్లో ప్రజలు అరాచక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు స్థానిక సంస్థల్లో భాగంగా ఒంటిమిట్ట మండలంలో జరుగుతున్న అరాచకానికి అడ్డుకట్ట వేయాలంటే ప్రతి ఒక్కరు టిడిపి గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామస్థాయిలో కూడా అరాచకం లేకుండా ప్రశాంతంగా జీవించే వాతావరణాన్ని కల్పిస్తామని ఆయన తెలియజేశారు. తెలుగు తమ్ముళ్లు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని, వైసిపి ఎన్ని కుట్రలు పన్నినా గెలుపు టిడిపి దే అని ధీమా వ్యక్తం చేశారు. ఒంటిమిట్ట మండలాన్ని ఎంతో పోటీ ఉన్న ఆంధ్ర భద్రాద్రిగా ప్రకటించిన ఘనత, వందల కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన ఘనత, సోమశిల నుండి శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీరు మళ్లించిన ఘనత, కోదండ రాముని కళ్యాణానికి శాశ్వత వేదికను నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడు ది అని, మరి గత ఐదేళ్లలో వైసిపి ఏం చేసిందో ప్రజలు ఆలోచించుకోవాలని, ప్రస్తుతం స్థానికంగా కూడా కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి ఒంటిమిట్టను కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు. ఒక ఓటు మీ ప్రాంతాన్ని, జీవన విధానాన్ని, మీ పరిసరాలను, మీ సంక్షేమాన్ని మారుతుంది అనే నమ్మకంతో ఓటు వేసి తెలుగుదేశం అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. వైసిపి కి వేసే ఓటు వృధాగా పోతుందని, తెలుగుదేశానికి ఓటు వేస్తే మీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మన ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడే మన పిల్లల భవిష్యత్తు కూడా బాగుంటుందని, కావున కబ్జాలు, దోపిడీలు, స్మగ్లింగ్లు చేసే వ్యక్తులను ప్రోత్సహించకుండా యువకులైన నిజాయితీపరులకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని, అందుకు కూటమి ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని, ఒంటిమిట్ట మండల ప్రజలు ఇది మా మండలమని గొప్పగా చెప్పుకునేలా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఆయన తెలియజేశారు. దయవుంచి ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ ప్రాంత అభివృద్ధికి, భవిష్యత్తులో మీ పిల్లల ఉన్నతికి ఉపయోగపడేలా సంక్షేమ అభివృద్ధిని సాధిస్తున్న కూటమి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.



# మట్టి మాఫియా మింగేస్తోంది

### -చెరువుల కడుపు కోసే దందా -ఏజెన్సీ చట్టాలపై మాఫియా దర్జా

### -ప్రశ్నిస్తే దాడులు.. -మట్టి దోపిడీకి హద్దు లేదు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలో మట్టి మాఫియా దౌర్జన్యం క్రమంగా కాకుండా, రోజురోజుకీ మరింత పెరుగుతూ ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అనుమతులు, పరిమిషన్లు ఏవీ లేకుండానే, సంబంధిత శాఖలకు చెప్పకుండానే, కొందరు నాయకుల పేరుతో "మేము మాట్లాడుకున్నాం. అన్నీ సర్దుకున్నాం" అంటూ బహిరంగంగానే ముట్టిని దోచేస్తున్నారు. చెరువుల గర్భభాగంలో జెసిబిలు దింపి ఎర్రటి మట్టిని తవ్వి, ట్రాక్టర్లలో ఎక్కించి, అధిక ధరలకు అమ్ముతున్నారు. , , ఆసుపాకతో పాటు అనేక రైతులు గ్రామాలు ఈ దోపిడీకి వేదికవుతున్నాయి. చెరువుల మట్టిని కూడా వదలకుండా కాజేసి, దాన్ని 'కాంట్రాక్టు' పేరుతో నగదు వేసుకుంటున్నారు. ఈ మద్ది దందాలో కొందరు అమాయక రైతులు నులను వశపరచుకొని, వారి పేరుతో చట్టవిరుద్ధ పనులు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత నిబంధనలను తుంగలో తొక్కుతూ, రైతులు నుల హక్కులను పక్కనబెట్టి ఈ మాఫియా స్వైరవిహారం చేస్తోంది. ప్రశ్నిస్తే బెదిరించడం, దాడులకు దిగడం, గ్రామాల్లో విభేదాలు లేపడం వీరి యధావిహిత పద్ధతి. ఆదివారం సోమవారం అనేక చోట్ల ఇష్టానుసారంగా కాంట్రాక్టులు కుదుర్చుకొని, ట్రాక్టర్ల దండుతో మట్టిని తరలించారు. గ్రామస్తులు అవడానికి ప్రయత్నిస్తే "నాయకులతో మాట్లాడుకున్నాం" అని, లేదా "మీరు మేలు చేస్తాం" అని మోసపూరిత హామీలు ఇస్తున్నారు. స్థానికులు చెబుతున్నాయి"ఇలా కొనసాగితే రాబోయే సంవత్సరాల్లో చెరువులు శూన్యమవుతాయి, నీటి కొరతతో పంటలు నాశనమవుతాయి. భూగర్భ జలాలు తగ్గిపోతాయి, మన భవిష్యత్తు చీకట్లో మునిగిపోతుంది." సంబంధిత శాఖ అధికారులను చరవాణిలో సంప్రదించగా అందుబాబులో లేరు, అధికారులు, రాజకీయ నాయకుల మౌనం చర్యలు లేకపోవడం మాఫియాకు మరింత బలం ఇస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నాడు. "ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ మట్టి దందాలను తక్షణమే ఆపాలి. వెరువుల మట్టిని మింగేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మా చెరువులు, మా భూములు కాపాడక పోతే మేమే రోడ్డెక్కుతాం" అని రైతులు నులు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తున్నారు.





# టిడిపి సానుభూతిపరులకు సంక్షేమ పథకాలు దూరం చేశారు

గత ప్రభుత్వం హౌస్ హెల్డ్ మ్యాపింగును దుర్వినియోగం చేసింది – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం హౌస్ హెల్డ్ మ్యాపింగును దుర్వినియోగం చేసిందని,తద్వారా టిడిపి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేశారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్ ఆరోపించారు.సోమవారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ఈ వాస్తవాలు వెలుగులో వచ్చాయన్నారు.హౌస్ హెల్డ్ మ్యాపింగులో తెలుగుదేశం సానుభూతిపరుల కుటుంబాలు, జాయింట్ కుటుంబాలుగా చూపడం ద్వారా ఏడాది కాలంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు దూరమయ్యారని వెల్లడించారు.దీని వలన అర్హులైన లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు అందుకోలేకపోయారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళి, హౌస్ హెల్డ్ మ్యాపింగులో అర్హులైన వారిని చేర్చి పథకా లు అందేలా చూడాలని కోరడం జరిగిం దన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు ద్వారా హౌస్ హెల్డ్ మ్యాపింగ్ చేసే సమయంలో తెలుగుదేశం సానుభూతి పరులందరినీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకుదూరం పెట్టేలా చేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్యను సరిదిద్ది అర్హత కలిగిన వారందరికి న్యాయం జరిగే విధంగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి ఇప్పటికి 9 నెలలు అవుతోందని గుర్తు చేశారు.ఇప్పటికీ బిల్లులు పెండింగులోనే ఉన్నాయని కావున ఈ అంశంపైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి హామీ పనులకు బిల్లులు చెల్లించే విధంగా నిధులు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే కార్యకర్తలు చాలా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందనిచెప్పారు.ఒకవైపు పోలవరం మరోవైపు రాజధాని,ఇంకోవైపుప్రాజెక్టులు,సాగునీటి కాలువల లైనింగ్పనులుజరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ కార్యాలయం కార్యదర్శి పూలమురళి,ఒంటికొండవెంకటేష్,తెలుగు యువత కొనకుంట్ల శ్రావణ్ కుమార్,గట్టు చంద్రశేఖర్ నాయుడు,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరయ్యేలా చూడు స్వామీ

నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు – హాజరైన నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డిపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన అంతిమంగా న్యాయమే గెలుస్తుందని మదనపల్లి వైకాపా నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం మదనపల్లె పట్టణం స్థానిక నీరుగుట్టి వారిపల్లిలో వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మాజీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరై కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభం వద్ద 101 టెంకాయలు కొట్టడం జరిగింది.అక్రమ కేసులో అరెస్ట్ ఆయిన ఎంపి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరై అక్రమ కేసుల నుండి బయటపడాలని స్వామి వారిని వేడుకున్నారు.నేడు వెలువడే కోర్ట్ తీర్పుతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని నీలకంఠేశ్వర స్వామికి మొక్కుకున్నారు.ఈ సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డిపైన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని,ఎన్ని రకాలుగా వేదించిన చివరికి న్యాయమే గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని,ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరయ్యేలా నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులు అందించాలని మొక్కుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం దండు రామాంజులు మాట్లాడుతూ సాక్ష్యాలు లేని లిక్కర్ స్కాంను సృష్టించి ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం దురదృష్ట కరమన్నారు.పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్చుకోలేక కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పరితపించే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వైసీపీ శ్రేణులు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ఎంపి మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ పని చేస్తుంటే,డిల్లీలోఆయనగొంతు నొక్కడానికే జైలులో పెట్టారని,అన్నింటిని ప్రజలు గమనిస్తున్నా రని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూకూటమిప్రభుత్వంకక్షపూరిత రాజకీయాలుమానుకోవాలనిహితవు పలికారు. త్వరలోనే ఎంపీనిరపరాదిగా ప్రజల ముం దుకు వస్తార న్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట శివారెడ్డి, ఎస్.వి.రమణ,ఈశ్వర్నాయక్,బీరంగిరేవతి, శారదారెడ్డి,శ్రీనివాసులు,శీలంరమేష్, అనంత ముని శేఖర్, మయూరిరఘునాథ్రెడ్డి,వి.ఎస్.రెడ్డి, మధు, రామంజులు,మల్లికార్జున,మహేష్గ్రానైట్, యూనస్, సాదిక్,యాసిన్,జబివుల్లా,నాగ మణి, వినుతా భాయి,లలితా రెడ్డి,మేరీ,మంజులలు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్లకు చెంగారీ స్వాగతం





**రైల్వే కోడూరు,మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖమంత్రి నాదెండ్ల మనోహర్ని తిరుపతి విమానాశ్రయంలో రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూరాజంపేట నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలియజేసారుమరి ముఖ్యంగా రాజంపేట నియోజక వర్గంలోని పౌర సరఫరాల శాఖ పని తీరు పై ఆరా తీసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు

# నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**సుండుపల్లి మేజర్న్యూస్ :** సుండుపల్లి మండల వ్యాప్తంగా ఒక సంవత్సరం నుండి19సంవత్సరాలపిల్లలకురక్తహీనత కాకుండా ఉండుటకు మండలంలోని అన్ని అంగనవాడి సెంటర్ల పిల్లలకు, స్కూల్ పిల్లలకు కళాశాలల విద్యార్థులకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడి నులి పురుగుల మాత్రలను ఇవ్వడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్స్ సహకరించి జయప్రదం చేయాలని తెలియజేశారు.

# రైలు క్రింద పడి వృద్ధుడు మృతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు మండల పరిధిలోని అనంతరాజుపేట రైల్వేకోడూరు మధ్య రాచపల్లె సమీపంలో అరవై ఏళ్ల వృద్ధుడు రైలు కింద పడి మృతి చెందినట్లు రేణిగుంట రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గౌరీశంకర్ ఆదివారం తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. మృతుడు ఎవరనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తెల్లని పంచ, చొక్కా ధరించిన మృతుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేసిన ఆర్ అండ్ బి అధికారులు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** పట్టణంలోని పెద్దతిప్పసముద్రం రోడ్డులోని షాదీమహల్ దగ్గర సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది.దీనిపై నేటి సూర్య దినపత్రికలో ఆదివారం " రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజల విజ్ఞప్తి" అనే శీర్షికతో వెలువడిన వార్తకు అధికారులు స్పందించారు. సోమవారం నియోజవర్గం వర్క్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప జెసిబితో నీరుని పక్కకు మళ్లించి తాత్కాలికంగా గుంతలు పడిన చోట రాళ్లతో గుంతల్లో కప్పి వేసి దానిపై మట్టితో మరమ్మత్తులు చేశారు.ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ ప్రస్తుతం వాహనదారులు ప్రజల,రాకపోకలు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేశామని,త్వరలోనే పూర్తిస్థాయిలో రోడ్డును మరమ్మత్తు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.దీంతో పట్టణ ప్రజలు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# పీలేరు కె.వి పల్లి మండలాల్లోని రైతులకు యూరియ కొరత



**కేవిపల్లి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు కె.వి పల్లి మండలంలోని రైతులకు యూరియ కొత్త ఏర్పడింది. ఈ రెండు మండలాలలో సుమారు 15000 ఎకరాలలో 45 రోజులకు నాట్లు వేసుకున్నారు. కలుపు తీయుటకు ఇది సరైన సమయం యూరియ సల్లుటకు రైతు భరోసా కేంద్రాల వెళ్లి విచారించగా యూరియా స్టాక్ లేదని అధికారులు చేతులెత్తేశారు. వరి విత్తనాలు మాత్రం ప్రైవేట్ షాపుల్లో కొనుగోలు చేశారు. యూరియ మాత్రం రైతు భరోసా కేంద్రాల్లోని కొనుగోలు చేయాలి. ఈ రెండు మండలాలలో ఆర్ బికేలుఉన్నాయి.అయితే యూరియా మాత్రం సరఫరా లేని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కలుపుతయుటకు మునుపు యూరియ ప్రధాన పాత్ర పోషిస్తుంది. యూరియసబ్సిడీ ధరలతో 45 కిలోలు 266.50 పైసలకు ,డిఏపి 50 కేజీలు 1334 రూపాయలు, పొటాషియం 50 కిలోలు 1510 కు విక్రయించాలి.అయితేఇవిఆర్బికేలోదొరకనికారణంగారైతులు నిస్సహాయకంగాఉన్నారు.పీలేరుడివిజన్అధికారివైవిరమణను వివరణ కోరగా వ్యవసాయ శాఖసకాలంలోయూరియనుసరఫరా చేయని కారణంగా ఆర్ బి కేలలో కూడా దొరకనిపరిస్థితిఉందనిజిల్లావ్యవసాయశాఖఅధికారులుకూడా తెలియజేశామని. అక్కడినుండి స్టాక్ వస్తే కానీ సరఫరా చేయలేమని ఆయన తెలిపారు.

# కుట్టుమిషన్ల కొరకు కమిషనరుకు మహిళలు వినతి

**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** టైలరింగ్ శిక్షణా పూర్తయి మూడు నెలలు పూర్తయిన టైలరింగ్ మిషన్లు అందించలేదని,శిక్షణా కేంద్రం నిర్వాహకులు నెలలు తరబడి కాలాయాపన చేస్తున్నారని శిక్షణ పొందిన మహిళలు సోమవారంనగర పంచాయతీ కమిషనర్ జీ.వి.పల్లవికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై కమిషనర్ మాట్లాడుతూ ఎంపీడీవో కృష్ణవేణికి విషయం తెలియజేసి కుట్టుమిషన్లు త్వరగా వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.దీంతో మహిళలు మునిసిపల్ కార్యాలయం నుండి వెనుదిరిగారు.



# ములకలచెరువులో రైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

– అన్నదాత సుఖీభవ – ర్యాలీలో పాల్గొన్న తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రైతులు అన్నదాత సుఖీభవ సంబరాలతో 150 ట్రాక్టర్లతో స్థానిక టీటీడీ కళ్యాణమండపం నుంచి టొమాటో మార్కెట్ వరకు తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో రైతులు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు సంబర సభలో దాసరిపల్లి జయ చంద్రరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతే రాజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రా



ంభించి అర్హులైన ప్రతి రైతుకు అందించిందని,ఈ పథకంలో కనీసం 10 సెంట్ల భూమి కలిగిన రైతులు, భూమి సాగు హక్కుదారులు, భూమి లేని కౌలు రైతులకు ఏడాదికి రూ. 20 వేలు చొప్పున లబ్ధి చేకూరిందని అన్నారు.జగన్ పాలనలో రైతులకు మద్దతు ధర లేదని, రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని చెప్పి మోసగించారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు పంటలకు మద్దతు ధర కల్పించారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేరని విమర్శలు చేసిన వైసీపీ నేతలు కళ్ళు తెరచి రైతులు, ప్రజల ఆనందాన్ని చూడాలన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 44867 మంది రైతులకు 31.40 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేసింది. అయితే, కొంతమందికి డబ్బులు చేరకపోవడంతో వ్యవసాయ శాఖ గ్రీవెన్స్‌లో మరి కొంతమంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. చాలా వరకు దరఖాస్తులు ఆమోదం పొందాయని, కొన్ని పరిశీలనలో ఉన్న, ఎన్నికల నియమావళి, ఈకేవైసీ, ఎన్‌పీసీఐ సమస్యల వల్ల నిధులు పడలేదని తెలిపారు. అర్హులైన రైతుల ఖాతాల్లో త్వరలో డబ్బులు జమ కానున్నాయి. రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది.పీఎం కిసాన్ సాయం వచ్చి,అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు రాని వారి కోసం ఏపీ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేదు. అలాంటి రైతులు సంబంధిత పత్రాలతో రైతు సేవా కేంద్రాలను సందర్శించి.. దరఖాస్తు చేసుకుంటే, అధికారులు వాటిని పరిశీలిస్తారు. అర్హత ఉంటే అర్హుల జాబితాలో చేర్చుతారని తెలిపారు.అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ సూపర్వైజర్ బాలాజీ, నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, సురేష్, త్యాగరాజు, కె.వి రమణ, సురేంద్ర నాయుడు, విశ్వనాథ్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, తులసిధర్ నాయుడు,జనార్దన్ రెడ్డి, శివారెడ్డి, శంకర్ రెడ్డి,రవి, రామాంజులు, శ్రీనివాసులు, చాంద్ భాషా, రెడ్డప్ప, రమణమూర్తి, బషీర్, శివ ప్రసాద్, గౌతమ్, రియాజ్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాజు, సునీల్, రహీం రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మదనపల్లి పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం పద్మశాలి సంఘం నాయ కులు,కుల బాంధవుల సంయుక్త ఆధ్వర్యంలో అమ్మచెరువుమిట్ట నందు గల శ్రీ మృత్యుంజయేశ్వర శివాలయం నందు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.పద్మశాలి సంక్షేమ సంఘం మదనపల్లి అధ్యక్షులుగా గుత్తి శ్రీరాములు,గౌరవ అధ్యక్షులుగా గుత్తికొండత్యాగరాజు,గౌరవసలహాదారుగా తిరువీధి మురహరి,ప్రధాన కార్య దర్శిగా సామల వెంకట సుబ్బయ్య,ఉపాధ్యక్షులుగా ఆమంచి మురళి, జింక ఆనంద్,సహాయ కార్యదర్శులుగా జక్కా రమేష్, గుత్తిరాజా,మంచిమధు,కోశాధికారిగా ఆమ ంచి రెడ్డెప్ప,ప్రచార కార్యదర్శి గుర్రం ఆదెప్ప, పిఆర్వోగా పుత్త రాజేష్,కార్యనిర్వాహక కార్యదర్శిగా సుధా రెడ్డిశేఖర్,పడిదం చంద్రశేఖర్, తిరివీధి అమరా వతి,కార్యదర్శులుగాసూదారెడ్డిశేఖర్,పలవర సురేష్, పొలంకిరెడ్డప్ప,ధ్రువకుమార్,డైరెక్టర్లుగా ఆమంచి నాగరాజు,జనగాంకృష్ణప్ప,చెన్న ఆదినారా యణ, గంజిరాల చంద్రశేఖర, హేమంత్ కుమార్, పలవర శ్రీనివాసులు,రఘునాథ్ స్వామిలను ఎన్ను కోవడం జరిగింది.ఈసందర్భంగావారు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో అవకాశం ఇచ్చిన పద్మశాలి కుటుంబ సభ్యులకుకృతజ్ఞతలుతెలిపారు.పద్మశాలి సంఘ సభ్యులనుఅభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు, శ్రీమృత్యుంజయేశ్వరశివాలయాన్ని అన్ని విధా లుగా అభివృద్ధిచేయడానికి పునరంకితమవు తామన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమం

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు పర్సనాలిటీ డెవల ప్మెంట్ అంశంపై (వ్యక్తిత్వ వికాస కార్యక్రమం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవ గాహన కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జి.చంద్రశేఖర్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, మానసిక స్థైర్యం, మరియు భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలపై కూలంకుషంగా విద్యార్థినివిద్యార్థులకువివరించారు.ఈ ప్రేరణాత్మక ఉపన్యాసంలో, ఆయన, “వ్యక్తిత్వ వికాసం అంటే కేవలం బాహ్య రూపాన్ని మెరుగుపరచడం కాదు, అంతర్గత ఆలోచనా విధానం, నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసం కలయిక” అని పేర్కొన్నారు. విద్యార్థులు సమయపాలన, లక్ష్య నిర్ధారణ, టీమ్‌వర్క్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలను ఆచరణలో అమలు చేసుకుంటే మాత్రమే జీవితంలో విజయాలు సాధించగలరని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచన మరియు సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు స్వీయపరిశీలన అలవాటు చేసుకోవాలని, నిరంతర అభ్యాసం ద్వారా తమ ప్రతిభనుమరింతగా పెంచుకుని అనుకున్న లక్ష్యాన్ని




సాధించిఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని సూచిం చారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలోకళాశాలప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,కార్యక్రమంలోవైస్‌ప్రిన్సిపల్‌డాక్టర్‌వి. వెంకటరమణ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర వివిధ విభాగాధిపతులు అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన వీర మహిళలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌ని అన్నమయ్య జిల్లా జనసేన వీర మహిళలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అన్నమయ్య జిల్లా మొత్తంగా ఉన్న పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు వీర మహిళలు రెడ్డి రాణి, కీర్తన, సుంకర శివమ్మ తెలియజేశారు.

# ఉచిత వైద్య శిబిరం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం అనంత రాజుపేట కరుణామయయి చారిటబుల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం అనంతరాజుపేట గ్రామ పెద్దల సహకారంతో కంటి వైద్య శిబిరం బీపీ షుగర్ వంటి వ్యాధులకు ఉచిత వైద్యం మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, చంద్ర స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఎంపీటీసీ బండారు మల్లికార్జున , మాజీ ఎం పిటిసి ముద్ద పోలు రామసుబ్బయ్య ,డేసు సన్నీ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు స్థానికనాయకులుధనియాలమని,బత్తలమనిషఫీ గ్రామస్తులు పాల్గొన్నారు,

# నవదోయకు ఎంపికైన విజడమ్ విద్యార్థి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు స్థానిక పాతబజారు నందు గల విజడమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన 9 వ తరగతి విద్యార్థి మం. భానుప్రకాష్ నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ నందు ఎంపికైనట్లు విజడమ్ విద్యాసంస్థల చైర్మెన్ ప్రదీప్ తెలి యజేశారు . అలాగే పాఠశాల నందు 7 వ తరగతి చదువుతున్న ప్రనీత్ టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైనా. ఈ ఇద్దరు విద్యారులను పాఠశాల చైర్మన్ ప్రదీప్, ప్రిన్సిపాల్ ప్రియాంక అభినందించి, సత్కరించారు. అడ్మిన్ డైరెక్టర్ మదన్మోహన్ అకాడమిక్ ఇంచార్జి ముఖేష్ మొదలగువారు పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

– విశ్వం కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం – ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్ఫోబెల్ డైరెక్టర్ ఎస్.జి.హెచ్ గౌడ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన బి.టెక్ విద్యార్థులు వారి తల్లితండ్రు లకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్డి.రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా విచ్చేసిన ఎస్.జి.హెచ్ గౌడ,డైరెక్టర్,ఇన్ఫో బెల్,ఐటీ సొల్యూషన్స్ బెంగళూరు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యార్థులు స్కిల్ డెవలప్మెంటులో మెరిట్‌గా ఉంటేనే ఉద్యోగాలుమెండుగావస్తాయనితెలి పారు. ఎతనుస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జేమ్స్ క్రిస్టి,బెంగళూరు మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీ లైఫ్ నుండి కార్పొరేట్ స్థాయికి ఎదగాలని తన తెలివితేటలు సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్,జె.ఎన్.టియూ, అనంతరం డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్సిటీ అకాడమిక్ స్కిల్ ఓరియెంటెడ్ నైపుణ్య కోర్సులకు ధీటుగా విద్యార్థులు పోటీపడి చదవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ బ్యాచ్ తో అటానమస్ రెండవ సంవత్సరం ప్రారంభిస్తున్నామని,విద్యార్థులు మంచి కళాశాలను ఎంపిక చేసు కోవడంలోనే వారి విజయం దాగి ఉందని,వారికృషికికళాశాల కల్పిస్తున్న అవకాశాలు ఉత్తమ బోధన తోడైతే ఉన్నత శిఖరాలు చేర వచ్చునన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చివరి వరకు కృషి చేయాలని అప్పుడే విజయం వరిస్తుందన్నారు.తల్లిదండ్రులఆశయాలకు అనుగుణంగాకష్టపడివారిఆకాంక్షలని నెరవేర్చాలన్నారు. విశ్వం గ్రూప్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూమంచిఅధ్యాపకబృందంతోఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించడం ఒక్క విశ్వం ఇంజినీరింగ్‌కళాశాలకేసాధ్యమన్నారు. కళాశాలకు అటానమస్ వచ్చిన తర్వాత ఇది రెండవ బ్యాచ్ అని వీరిపై మాకు మరింత బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం.ప్రభా కర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీన్స్,విభాగాధి పతులు వారి తల్లిదండ్రులు, బి.టెక్ విద్యార్థులు వారి తల్లితండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# స్టార్టప్,ఆవిష్కర్తలలో నిధుల అవకాశాలపై అవగాహన

– మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో వర్క్‌షాప్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లోని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ మరియు ఇనిస్టిట్యూషన్ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) వారు తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఔట్రీచ్ కమ్ క్లస్టర్ ఇన్నోవేషన్ సెంటర్ సహకారంతో (డిఎస్ఐఆర్ ప్రిజం)పథకాలు–ఇన్నోవేషన్అండ్ఎంటర్ప్రె న్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం"అనే అంశంపై సోమవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ సెషన్‌ను తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఔట్రీచ్ కమ్ క్లస్టర్ ఇన్నోవేషన్ సెంటర్ సమన్వయకర్త ప్రొఫెసర్ పి.జోత్స్నా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం (డీఎస్ఐఆర్) ద్వారా వ్యక్తులు, స్టార్టప్‌లు ఎంఎస్ఎం ఈలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం (ప్రిజం) చొరవపై వివరణాత్మక అంతర్దృష్టులను పంచుకున్నారు.ఇందులో భాగంగా విద్యా ర్థులు,అధ్యాపకులు స్టార్టప్‌లు మరియు ఆవిష్కర్తలలో నిధుల అవకాశాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ మద్దతు గల పథకాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. ప్రతిపాదన తయారీ,పేటెంట్ సాంకేతిక వాణిజ్యీకరణపై పాల్గొనేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు అంశాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలోఆర్అండ్‌డి అడ్వైసర్‌డాక్టర్ తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్య,సీనియర్ మేనేజర్ యూ.విజయలక్ష్మి పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ జెండాతో ర్యాలీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సోమవారం ఉదయం రాయచోటిలో విద్యాశాఖ, జిల్లా పర్యాటక శాఖ మరియు ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాయచోటి లోని చిత్తూరు రోడ్డు వద్ద ఉన్న శివాలయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డి ఐఈఓ రవికుమార్, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్, డీఈవో సుబ్రహ్మణ్యం, డిఎస్పి కృష్ణమోహన్, జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, తదితర జిల్లా అధికారులు తదితరులతో కలిసి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని రాయచోటి లోని చిత్తూరు రోడ్డు వద్ద ఉన్న శివాలయం దగ్గర నుండి బంగ్లా సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివరిగా బంగ్లా సర్కిల్ దగ్గర, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులతో మానవహారం గా ఏర్పడి 100 మీటర్ల జాతీయ జెండాతో జాతీయ గీతాన్నిఆలపించారు.ఈర్యాలీలోప్రభుత్వ జూనియర్ కళాశాల( బాలికలు), జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కల్పన ఒకేషనల్‌జూనియర్‌కాలేజ్,లక్ష్మీశ్రీనివాస్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, శ్రీ సందీప్ జూనియర్ కాలేజ్, పద్మావతి జూనియర్ కాలేజ్( బాలికలు), సిఎస్ రాజు జూనియర్ కాలేజ్, శ్రీ సాయి జూనియర్ కాలేజ్, చందన శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, డైట్‌కాలేజ్,నర్సింగ్‌కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు, ఏఎన్ఎంలు,తదితరవిద్యాసంస్థల నుంచి సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటుజూనియర్‌కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.సి పద్మశాలిలకు ఇవ్వడం హర్షణీయం



కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకురైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీఇంచార్జ్,కడపజిల్లాఅర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిఆధ్వర్యంలోపుల్లంపేట మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందినటువంటి చిన్న శివయ్య బి.సి నాయకునికి రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం చాలా సంతోషమని, పుల్లంపేటలో పద్మశాలీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుముకలాంటి వారు అని భవిష్యత్తులో పద్మశాలి కమ్యూనిటీకి ఇంకా మంచి పదవులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పిస్తామని పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు తెలియజేశారు.



# రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సానిపాయి రేంజ్ పరిధిలో రైతులు వేసుకున్న పంట లను అడవి జంతువులైన ఏనుగులు అడవి పందులు,పంటను నష్టం చేయడం వల్ల నష్టం జరిగిన సానిపాయి రేంజ్ పరిధిలోని సుండుపల్లి మండలానికి చెందిన పదిమంది రైతులకు 1,95,000 వేల రూపాయలు చెక్కులను అన్నమయ్య జిల్లా డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందించడం జరిగిందిని సానిపాయి రేంజ్ అధికారి వైసిరెడ్డి తెలిపారు. అలాగే నష్టపరిహారాన్ని అందుకున్న రైతుల వివరాలు చెన్నం శెట్టి నాగయ్య, వీర నాగయ్య, గోవిందు కొండయ్య, బాడేపల్లి లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, శ్రీనివాసులు, సుజాత, గురుమూర్తి, సిద్దయ్య లు ప్రభుత్వంఅందించిననష్టపరహారచెక్కులనుఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవి శాఖ అధికారిని అంజనా స్వాతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చేఫిర్యాదులనునిర్ణీతగడువులోగాపరిష్కరించాలని,జిల్లా ఎస్.పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పోలీసుఅధికారులనుఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోఅదనపుఎస్పీఆధ్వర్యంలోప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదు లకు మొదట ప్రాధాన్యతనిస్తూసత్వరమేసమగ్రవిచారణజరిపి,వారిసమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలుజిల్లాలోనిపోలీస్‌స్టేషన్లో,సర్కిల్‌కార్యాలయాలు,సబ్‌డివిజన్ కార్యాలయాలలోఫిర్యాదుచేయవచ్చునిసూచించారు.సదరుఫిర్యాదులనుప్రజా సమస్యల పరిష్కారవేదికఫిర్యాదులుగానేపరిగణించిసకాలంలోసత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి తెలిపారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులదే

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ రామచంద్ర రెడ్డిఅన్నారు. సోమవారం స్థానిక అజయ్ ఫంక్షన్ హాల్‌లోబాబుషూరిటీమోసంగ్యారంటీకార్యక్రమంపైనాయకులకు కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇప్పటి వరకు అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రతిరోజు ప్రతిపక్షాలపై కక్ష సాధింపులు చేస్తున్నాడు తప్ప ప్రజా పాలన పై దృష్టి సాధించడం లేదని, అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరువు ప్రతిష్టలతో ఉన్న పెద్దిరెడ్డి కుటుంబం పై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడం తీవ్ర అన్యాయమని, రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, ప్రజలు కూడా మీ పాలన తీరును గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారే బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం పలువురు నాయకులకు పార్టీ పదవులకు ఎన్నికైనట్లు నియామకపత్రాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ఆగ మోహయుద్దీన్, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, మండల అధ్యక్షుడు చింతల రమేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఎస్టిడి హరి, వేంపల్లి బావాజీ, వెంకటపతి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైల్స్ వ్యాపారం లక్కీ టైల్స్ మాల్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి

– క్లాస్ –1 కాంట్రాక్టర్ రెహామాన్ ఖాన్ లోడి అకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టైల్స్ వ్యాపారం లక్కీ టైల్స్ మాల్ అగ్రపథాన నిలవాలని క్లాస్ –1 కాంట్రాక్టర్ రెహామాన్ ఖాన్ అకాంక్షించారు. సోమవారం మదనపల్లి సమీపంలోని సర్కార్ తోపు వద్ద లక్కీ టైల్స్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి రెహమ్మాన్ ఖాన్ హాజరై లక్కీ టైల్స్ మాల్ యజమాని శ్వేత నగేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకం,నిజాయితీ ఎంతో ముఖ్యమన్నారు. నగేష్ తనకు చాలా రోజులుగా పరిచయమని, వినియోగదారులకు ఆయన మంచి సేవలందిస్తారని తెలిపారు. ముఖ్యంగా లక్కీ టైల్స్ మాల్ నందు లేటెస్ట్ టెక్నాలజీ కలిగిన అనేక రకాల టైల్స్ అందుబాటులో ఉనాన్నయన్నారు. సామాన్యులుసైతంఅందమైనటైల్స్‌తోతమ ఇంటిని నిర్మించుకోవాలంటే లక్కీ టైల్స్ మాల్ ని సంప్రదించాలని సూచించారు. అనంతరం శ్వేత నగేష్‌దంపతులురెహమాన్‌ఖాన్‌లోడినిశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్,డవ్ నాగరాజ,గోపి తదితరులు హాజరయ్యారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్ఐ నరసింహారెడ్డి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వీరబల్లి ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు మండలం లోని వివిధ గ్రామాలలో 17 సంవ త్సరాల లోపు ఉన్న మైనర్లు వాహనా లతో పాటు ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు తప్పనిసరిగా డ్రైవిం గ్ లైసెన్స్ కలిగి ఉండాలి రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి వాహనం దా,రులు సహకరించాలన్నారు తప ్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదు రోడ్ద భద్రత పాటించాలి. వేగం తగ్గిం చాలి. సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహ నాలు నడపరాదు చట్టానికి విరుద్ధంగా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు.

# ఆవుల వేణుగోపాల్ రెడ్డి వృత్తికి పలువురు సంతాపం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** దేవపట్ల మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలో ఆవుల వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి,దేవపట్ల గ్రామ అభివృద్ధి కి వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఆయన ప్రశంసించారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆవుల వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుమారులుమాజీడీసీఎంఎస్‌చైర్మన్‌ఆవుల విష ్ణవర్ధన్ రెడ్డిని, వారి సోదరుడు ఆవుల మల్లికార్జున రెడ్డి లను పరామర్శించారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు,,మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వాసుదేవ రెడ్డి, యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి, సర్పంచులు అంచల రామ చంద్ర, దండు నాగభూషన్ రెడ్డి, పాల వెంకట రమణనాయుడు,పలవలిఅమరనాథ రెడ్డి,కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, మేధావుల ఫోరమ్ నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జి ఎం డి ఇర్షాద్,మాజీ సర్పంచ్ బట్టా ప్రభాకర్ నాయుడు, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, మాజీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిన్నమండెం అంజనప్ప, మాజీ ఎంపీటీసీ శివయ్య,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ ,వాయల్పాటిఆనందరెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి , నరసింహా రెడ్డి,కిషోర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిటిసి లు జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీ నారాయణ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలన్నారు .



# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు

– బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీలో నిస్సార్ అహ్మదౌ – కౌన్సిలర్ వెంకటశివా రెడ్డి ఆధ్వర్యంలో 2వ వార్డులో ఇంటింటా ప్రచారం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మదనపల్లి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. సోమవారం మదనపల్లి పట్టణం రెండవ వార్డు నందు కౌన్సిలర్ వెంకటశివా రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసంగ్యారెంటీకార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మదనపల్లి చైర్ పర్సన్ మనుజా రెడ్డిలను కౌన్సిలర్ వెంకట శివా రెడ్డి ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి,కౌన్సిలర్లు ఎస్.వి.రమణ,ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,వైసిపీ నాయకులు శీలం రమేష్,అనంత మునిశేఖర్, వీఎస్‌రెడ్డి,దండురామాంజులు,మాధవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,చిప్పిలిమల్లికార్జున రెడ్డి,సాంబశివా రెడ్డి,బీరంగి రేవతి,శారదా రెడ్డి,నాగమణి,వినుతా భాయి,లలితా రెడ్డి,మంజుల తదితరులతో కలసి బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. క్యు ఆర్ కోడ్ కలిగిన ప్లకార్డులను చేతబట్టి ప్రజలను కలుసుకుని చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించారు. ఈ కార్యక్రమానికిప్రజల నుంచి ఆదరణ లభించింది. ముఖ్యంగాసూపర్ సిక్స్ పథకాల పేర్లు చెప్పి ప్రజలను మోసం చేసి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పిన ఆడబిడ్డ నిధి,నిరుద్యోగులకు భృతి చెల్లించలేదని ఆరోపించారు. రైతులకు పంటకు నష్టపరిహారం చెల్లించలేదని,పంటలు బీమా ఎత్తివేశారన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులతో భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ శ్రేణులు అక్రమ కేసులకు భయ పడరని,వారికి ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు సూపర్ సిక్స్ తోపాటు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలుచేయడంవిస్మరించాలనిగుర్తు చేశారు. ప్రజల తరపున వైఎస్ఆర్సిపి,కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి మేలు జరిగేలా చూస్తోందన్నారు.

# అట్టహాసంగా లక్కీ టైల్స్ మాల్ ప్రారంభోత్సవం

– హాజరైన దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి,చల్లపల్లె నరసింహారెడ్డి,శ్రీరామ్ చినబాబు – తరలివచ్చిన రాజకీయ,వ్యాపార ప్రముఖులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,సర్కార్ తోపు వద్ద నూతనంగా నిర్మించిన అతి పెద్ద లక్కీ టైల్స్ మాల్ సోమవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి తంబళ్లపల్లి టిడిపి ఇంఛార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి, చల్లపల్లె నరసింహారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,వెలుగు సంస్థ సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,బిజెపి నాయకులు యల్లంపల్లె ప్రశాంత్,బర్నేపల్లి రవికుమార్, పూల నాగరాజు,అజ్మతుల్లా ఖాన్,యువనాయకుడు శ్రీకాంత్ విచేశారు. ముందుగా అతిథులకు లక్కీ టైల్స్ మాల్ యజమాని శ్వేత నగేష్ అపూర్వ స్వాగతం పలికి,శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ లక్కీ టైల్స్ మాల్ నందు గృహాలు నిర్మించుకునే వారికి అన్ని రకాల టైల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. అధునాతనమైన,అద్భుతమైన టైల్స్ అందరికీ సరసమైన ధరలకే లభిస్తాయన్నారు. మదనపల్లె,తంబళ్లపల్లె నియోజవర్గాల ప్రజలకు ఈ టైల్స్ మాల్ ఎంతో సమీపంలో ఉండడం శుభ పరిణామమన్నారు. లక్కీ టైల్స్ మాల్ వ్యాపార పరంగా అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం మాల్ యజమాని శ్వేత నగేష్ మాట్లాడుతూ మా లక్కీ టైల్స్ మాల్ నందు ప్రూఫింగ్,శానిటరీ వేర్,సిసి ఫిట్టింగ్,చిమ్నీస్,కిచెన్ సిలిగ్స్,బాత్రూం ఫిట్టింగ్స్ ఇంకా పలురకాల టైల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటి నిర్మాణాల లో అత్యాధునిక,సాంకేతికత కలిగిన పలురకాల టైల్స్ కలిగి ఉండడం మా లక్కీ టైల్స్ మాల్ ప్రత్యేకత అన్నారు. అదేవిధంగా ప్రారంభ ఆఫర్ కింద ప్రతి రూ.50 వేలు టైల్స్ కొనుగోలుపై 10 గ్రాములు,రూ.లక్ష కొనుగోలుపై 20 గ్రాములు, రూ.రెండులక్షల కొనుగోలుపై 40 గ్రాములు వెండి ఉచితంగాఅందజేయడంజరుగుతుంద న్నారు. కావున ప్రజలు లక్కీ టైల్స్ మాల్ ని సందర్శించి పలురకాలడిజైన్లుకొనుగోలుచేసివారి నివాసాలను మరింతఅద్భుతంగా నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రారంభోత్సవానికి విచ్చేసి మా ఆతిథ్యాన్నిస్వీకరించినప్రముఖులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు..



# పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి పెట్టాలి



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి తో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితోప్రజలసమస్యలనునాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతోవచ్చినప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు : లక్కిరెడ్డిపల్లి మండలం పల్లి గ్రామం పరిధిలోని వేముల వాండ్లపల్లి కు చెందిన కాల్వ చంద్రశేఖర్ తల్లితండ్రులు ఇద్దరు లేరని అన్నదాత సుఖీభవ స్కీము తనకు గతంలో వచ్చేదని ఇప్పుడు నిలుపుదల చేశారని మా కుటుంబంలో ఎటువంటి ఉద్యోగస్తులు లేరని కావున తన అన్న దాత సుఖీభవ ఇప్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. అదేవిధంగాకలికిరి మండలం చీటీపల్లి గ్రామం మజారా రంగనాథపురానికి చెందిన ఈ శ్రీనివాసులు గత మూడు సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో వెన్నెముక, ఎడమ చేయి, ఎడమ కాలు పూర్తిగా పనిచేయడం లేదని నా సదరన్ సర్టిఫికెట్ ను పరిశీలించి నాకు 6000 పెన్షన్ వస్తున్నదని నాకు 15000 పెన్షన్ ఇప్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. కార్యక్రమంలోసంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓమధుసూదనరావు,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరుని కలిసిన మదనపల్లె నూతన సబ్ కలెక్టర్

– అనంతరం బాధ్యతలు స్వీకరించిన చల్లా కళ్యాణి



**మదనపల్లె,మేజర్న్యూస్** : మదనపల్లె డివిజన్ నూతన సబ్ కలెక్టరుగా నియమింపబడిన చల్లా కళ్యాణి సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరినిరాయచోటికలెక్టరేట్నందుఆయనచాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని అభినందించి,మదనపల్లె డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాలనిసూచించారు. అనంతరంమదనపల్లెలోని తన కార్యాలయంలో సబ్ కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్ పూర్తయిన వెంటనే ఆంధ్ర క్యాడరుకి కేటాయించడంతో ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు మదనపల్లె సబ్కలెక్టరుగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది,డివిజనులోని పలువురు తహసీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది నూతన సబ్ కలెక్టర్చల్లా కళ్యాణికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ముంగర దీన దయాల్ జయంతి




**సంబేపల్లి మేజర్న్యూస్ :** ధార్మిక సేవలో సామాజిక బాధ్యతలో ఆదర్శప్రాయుడైన కీర్తిశేషులు ముంగర దీనదయాళ్ గారి 93 వ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు, ఊరికి చేసిన సేవలు ప్రజల హృదయాలలో సజీవంగా ఉంటాయని ఆయన చేసిన సేవలను స్మరించు కున్నారు. సేవా సంకల్పానికి నేడు నిర్వచనమవుతున్న దీన దయాళ్ గారి జీవితం ..ప్రతి దినం, ప్రతి విద్యార్థి జీవితం వెలిగించే జ్యోతి కావాలని ఆకాంక్షించారు. ఆయన సేవలకు, ఆశయాలకు శిరసు వంచి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర, కిన్నెర ఖగేంద్ర రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి,దేవప్రసాద్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ అమర నాథ రెడ్డి, స్థానిక యువకులు నాగేష్ రాజు,పాలగిరి సుధీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు పాముల బెడదతో ప్రజలు భయపాంతులు

పాము కాటుకు తృటిలో తప్పించుకున్న వృద్ధురాలు



**చిట్వేలి, మేజర్న్యూస్ :** ఎటు మల్లి నా చెమ్మ చీకటి అందులో పక్కనే గుంజన నది చుట్టూ పొలాలు మధ్యలో ఊరు ఆ ఊరిలో సుమారు 10 నుండి 12 వీధి దీపాలు వెలిగేవి ఇంటి బయటకు రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పాముకాటుకు గురవుతామము భయప్రాంతులకు గురవుతూజీవిస్తున్నారు. అది ఎక్కడ అనుకుంటున్నారా అన్నమయ్య జిల్లా ,చిట్వేలి, మండలం కె ఎస్ అగ్రహారం, పంచాయతీ పాత అగ్రహారం గ్రామం లో చోటుచేసుకుంది. సోమవారం, ఆ గ్రామంలోని వృద్ధురాలు ఇంటి బయటకు వచ్చి దారిలో వెళుతుండగా ఓ పెద్ద పాము ఎదురుగా కంటపడిందిఆమె చేతిలో ఉన్న కర్రతో అదిలించిన పైకి రావడంతో ఆమె పాము కాటుకు తృటిలో తప్పించుకుంది. చూసినగ్రామంలో ప్రజలు ఆ పామును కొట్టేశారు. ఇలాంటివి ఎన్నో జరుగుతున్నాయి. వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఇంటి బయటకు రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుం జన నది పారేటప్పుడు రకరకాల విషపురుగులు గ్రామం లోకి చేరుకుంటాయని వాటినుండి రక్షణ లేక మేము జీవిస్తున్నామని ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న వీధి దీపాలు కూడా వెలిగించకుండా గ్రామపంచాయతీ అధికారులు నెమ్మకు నీరు ఎత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు దీపాలు మాత్రమే వెలుగుతున్నాయని మిగిలిన వాటిని వెలిగించాలని పలుమార్లు కోరిన స్పందన లేదని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. వీధిలో వీధి దీపాలు ఉంటే విషపూరిత మైన పాములు తేళ్లు వంటి వాటి నుండి ఇబ్బందులు లేకుండా ఉండవచ్చని కంటికి కనపడతాయి కాబట్టి చూసుకొని కాలు బయటపెడతామని ఆ గ్రామ



ప్రజలు చెబుతు న్నారు. ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభి.వృద్ధికి ఎంతో చేస్తున్న మా గ్రామాన్ని మాత్రం వీధి దీపాలు వెలిగించమని అడిగిన పంచాయతీ అధికారులు ఏమి పట్టనట్లు ఉన్నారని ఉన్నత స్థాయి అధికారులైనా మా గ్రామం వైపు చూసి వీధి దీపాలు వెలిగించాలని ఆ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు

# రోడ్డుపై నిలిచిన వర్షపు నీరుకు తాత్కాలిక పరిష్కారం



**బి కొత్తకోట, మేజర్న్యూస్** : బి కొత్తకోట పట్టణంలోని పిటీఎం రోడ్డు ఏటిగడ్డసమీపంలోరోడ్డు పై నిలిచిన వర్షపు నీటితోవాహనదారులకు ఇబ్బంది పడుతున్న సమస్యను టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజలు,తక్షణమే స్పందించి స్థానిక టీడీపీ నాయకులను అక్కడకుపంపించివర్షపునీరు నిలవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జయచంద్రరెడ్డి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన స్థానిక నాయకులు జేసీబీసహాయంతోవర్షపు నీరు నిలిచిన చోట చదును చేసి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాదం లోకనాథ్ రెడ్డి, చావిడి కిట్టన్న, శివరాం పాల్గొన్నారు.

# ఆటోలకి గేటు చెల్లించాలని గుత్తేదారుడు డిమాండ్

– ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** ఆటోలకు గేట్ కట్టేందుకు జీవో లేదని,అయినప్పటికీ ప్రతి ఆటోకు 30 రూపాయలు అధికంగా గుత్తేదారుడు డిమాండ్ చేస్తున్నారని ఆటో డ్రైవర్లు పేర్కొన్నారు. చెల్లించకపోతే దుర్భాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సోమవారం ఆటో డ్రైవర్లు,ఆటో డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుడుము శరత్ సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కరించేందుకు వచ్చి ఆటోకు కనీసం రూ. 10 చెల్లించాలని యూనియన్ నాయకులు, ఆటోడ్రైవర్లకికమిషనర్కోరగా,జీవోఉంటే కచ్చితంగా చెల్లిస్తామని ఎటువంటి జీవో లేకున్నా గుత్తేదారుడుగేటు చెల్లించలేదని కారణంగా దుర్భాషలాడుతున్నారని కమిషనరుకి తెలిపారు. ఈ విషయం మాట్లాడుతున్నప్పుడుకమిషనర్ఎదుటే గుత్తేదారుడు దుర్భాషలాడడం శోచనీయం. ఆటో డ్రైవర్లను దుర్భాషలాడితే సహించేది లేదని,గేటు చెల్లించేది లేదని ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుడుము శరత్ ఆటో డ్రైవర్స్ తేల్చి చెప్పేశారు.

